



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
డిసెంబర్ 30, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ల బలవన్మరణం

అప్పుల బాధతో ఒకరు, తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మరొకరు

ఉమ్మడి మెదక్ జిల్లాలో కలకలం



## తండ్రీకొడుకులు ఇద్దరినీ ఇరికించేందుకే హరీశ్ రావు సిట్ కోరారు: మంత్రి కోమటిరెడ్డి

మామ, బావమరిదిపై కోపంతో హరీశ్ రావు విచారణ కోరారన్న మంత్రి

సీఎం విచారణకు ఆదేశించారని వెల్లడి.. ఒకరో, ఇద్దరో జైలుకు వెళతారని వ్యాఖ్యలు



## మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ

9.87% పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం.. పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట

సొత్తును వెనక్కు తేవడంలో రాష్ట్రం టాప్.. ఫోన్ ట్యాప్ కేసులో ఇంటర్‌పోల్ సాయం

'సంధ్య థియేటర్'పై విచారణ సాగుతోంది.. వార్షిక నివేదిక విడుదలలో డీజీపీ జితేందర్



# రైతు భరోసా ఎవరికి?

సాగు చేసిన మొత్తం విస్తీర్ణానికి ఇద్దామా?

ఆదాయపు పన్ను చెల్లింపుదారుల సంగతేంటి?

సింగరేణి, 4వ తరగతి ఉద్యోగులకు ఇవ్వాల్సిందే

కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలుంటే ఇవ్వొద్దు

కటాఫ్‌ను ఏ ప్రాతిపదికన నిర్ణయిద్దాం?

భట్టి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ

మరికొన్ని సార్లు సమావేశం కావాలని నిర్ణయం

సమగ్ర అధ్యయనం తర్వాతే క్యాబినెట్‌కు సిఫారసు

హైదరాబాద్, డిసెంబరు 29 : కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలున్న భూములను వదిలేసి... సాగు చేస్తున్న భూములకే రైతు భరోసా ఇద్దామా? ఆదాయపు పన్ను చెల్లింపుదారుల్లో ఏయే వర్గాలను మినహాయించాలి? ఎవరికి ఇవ్వాలి? సింగరేణి ఉద్యోగులకు, నాలుగో తరగతి ఉద్యోగులకు ఇవ్వొచ్చా? ఇవ్వకపోతే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయి? వంటి పలు అంశాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం ఆదివారం సుదీర్ఘంగా చర్చించింది. సమావేశంలో తొలుత రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం, ఉపసంఘం పలు అంశాలపై చర్చలను ప్రారంభించింది. గతంలో ఉమ్మడి జిల్లాలవారీగా నిర్వహించిన సదస్సుల్లో వ్యక్తమైన అభిప్రాయాలు, అధికారులు తయారుచేసిన నివేదికలపై చర్చించారు. ఉపసంఘం చేపట్టిన క్షేత్రస్థాయి పర్యటనల్లో ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు రైతుభరోసా ఇవ్వొద్దనే అభిప్రాయాలు వ్యక్తమైన విషయం ప్రస్తావనకు వచ్చింది. అయితే, ఐటీ చెల్లించే సింగరేణి ఉద్యోగులు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో సుమారు 4 లక్షల మంది ఉన్నారని, వీరందరికి ఇవ్వకపోతే ఇబ్బంది అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమైనట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎం- కిసాన్ పథకం మార్గదర్శకాలు కూడా ఉపసంఘం భేటీలో చర్చకు వచ్చాయి. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదార్లు, ఐదేళ్లలో మూడుసార్లు లేదా వరుసగా రెండేళ్లు ఐటీ చెల్లించినవారు, వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, సీఏలు, ఆర్కిటెక్టులు వంటి వృత్తి నిపుణులకు

(మిగతా 2వ పేజీలో)



## కన్హా శాంతివనం

# రాష్ట్రానికే గర్వకారణం

కన్హా శాంతివనం.. అద్భుత ప్రపంచం

పర్యావరణానికి మీ సేవలు అమోఘం.. నిర్వాహకుడు కమలేశ్‌తో రేవంత్

ఆర్ఆర్ఆర్ టెండర్లపై మంత్రి కోమటిరెడ్డికి సీఎం అభినందనలు


# టాలీవుడ్‌పై 'అక్కినేని' చెరగని ముద్ర

తెలుగు సినిమాను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు

రాజ్‌కపూర్, మొహమ్మద్ రఫీ, తపన్ సిన్హా

జీవితాలు యావత్ సినీ పరిశ్రమకు స్ఫూర్తి

'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, డిసెంబరు 29 : ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారని ప్రధాని మోదీ కొనియాడారు. తన కళా వారసత్వంతో టాలీవుడ్‌పై చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఆయన సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు, విలువలు ఉట్టిపడేవని పేర్కొన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 117వ ఏపిసోడ్‌లో భాగంగా ఆయన పలు అంశాలపై ప్రసంగించారు. అక్కినేనితో పాటు రాజ్‌కపూర్, మొహమ్మద్ రఫీ, తపన్ సిన్హా భారతీయ సినిమాకు ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు. వీరి జీవితాలు యావత్ సినీ పరిశ్రమకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. వీరి సినిమాలు సామాజిక స్పృహ, జాతీయ ఐక్యత సందేశాన్ని కలిగి ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలు భారతీయ చలనచిత్ర రంగంవైపు చూస్తున్నాయని

(మిగతా 2వ పేజీలో)



## మన్మోహన్ అంత్యక్రియలపై రాజకీయం సరికాదు

### ::: కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, డిసెంబరు 29 : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలపై కాంగ్రె స్ పార్టీ రాజకీయం చేయడం సిగ్గు చేటని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. దీన్‌దయాల్ కోచింగ్ సెంటర్‌లో ఉచితంగా చదువుకుని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులను కేంద్రమంత్రి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న పది సంవత్సరాలు సూపర్ పవర్‌గా సోనియాగాంధీ కొనసాగుతూ ఆయనను రబ్బర్ స్టాంపుగా మార్చారని ఆరోపించారు. మన్మోహన్ సేవలను గుర్తించి అధికారికంగా అంత్యక్రియలను నిర్వహించి, ఢిల్లీలోనే స్మారక స్థల్ నిర్మించేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. మాజీ ప్రధానిగా పీవీ నర్సింహారావు అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించకుండా అవమానించిన కాంగ్రెసకు మోదీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను ఆహ్వానించిన కేంద్ర ప్రభుత్వానికి సంజయ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది రాష్ట్ర ప్రజలకు కేంద్రం ఇచ్చిన సంక్రాంతి కానుక అన్నారు.



# జనవరిలోగా బీజేపీకి కొత్త అధ్యక్షుడు!

## ఢిల్లీలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పురోగతిపై భేటీ

న్యూఢిల్లీ: జనవరి నెలాఖరులోగా బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. జనవరి 10 నాటికి అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షుల ఎన్నిక పూర్తికానుండగా, రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నికలు 15 నాటికి పూర్తవుతాయి. ఆ తర్వాత జనవరి నెలాఖరు కల్లా పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించనున్నారు. ఆదివారం ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కీలక సమావేశంలో గత ఏడాది కాలంగా జరుగుతున్న పార్టీ సంస్థాగత ఎన్నికలకు సంబంధించిన పురోగతిపై అన్ని రాష్ట్రాల అధ్యక్షుల నుంచి నివేదిక తీసుకున్నారు. అంతేగాక పార్టీ అంతర్గత ఎన్నికలపై కూలంకషంగా చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు అన్ని రాష్ట్రాల పార్టీ అధ్యక్షులు, పార్టీ జాతీయ పదాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ,

(మిగతా 2వ పేజీలో)

# రైతు భరోసా ఎవరికి?



పీఎం- కిసాన్ పథకాన్ని వర్తింపచేయటం లేదు. అయితే, దీనిని రాష్ట్రంలో పూర్తిగా అనుసరించలేమని, కొన్ని వర్గాలను మినహాయించి మిగిలిన వర్గాలకు రైతుభరోసా ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు దాదాపు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అందులో తప్పనిసరిగా సింగరేణి ఉద్యోగులు, నాలుగో తరగతి ఉద్యోగులు ఉండేలా చూడాలని భావించారు.

**కటాఫ్ పెట్టినా.. అందరికీ వర్తించేలా!**

గడిచిన ఆరేళ్లలో పెట్టుబడి సాయం పొందిన రైతుల సంఖ్య, సాగవుతున్న భూ విస్తీర్ణం, బడ్జెట్ కేటాయింపులపైనా చర్చించారు. మొత్తం కలిపి రూ. 80,453 కోట్లు చెల్లించగా... ఇందులో సాగు చేయని భూములకు రూ. 21,284 కోట్లు చెల్లించినట్లు వ్యవసాయశాఖ అధికారులు నివేదికలో పేర్కొన్నారు. ఈ అంశంపై ఉపసంఘం సభ్యులు దృష్టి సారించారు. సాగుకు యోగ్యంకాని భూములకు ఎట్టి పరిస్థితుల్లో రైతుభరోసా ఇవ్వొద్దని తీర్మానించారు. కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు, స్థిరాస్తి వెంచర్లు, రహదారుల భూసేకరణలో పోయిన భూములకు కూడా గత ప్రభుత్వంలో ఇచ్చారని, ఇలాంటి జాబితాలో ఉన్న భూములకు రైతుభరోసా ఇవ్వకూడదని ఏకాభిప్రాయానికి వచ్చారు. సాగు చేసిన భూములకు మాత్రమే రైతుభరోసా ఇచ్చే పక్షంలో... సంపన్నులకు, భూస్వాములకు ఇవ్వాలా? వద్దా? అనే చర్చ కూడా వచ్చింది. పదుల ఎకరాల్లో భూములున్న వారి సంగతేంటి? కటాఫ్ పెట్టాలా? కటాఫ్ పెడితే ఎన్ని ఎకరాలకు? తదితర అంశాలపైనా చర్చించారు. 10 ఎకరాల వరకు కటాఫ్ పెడితే.. 12 ఎకరాలున్న రైతులకు 10 ఎకరాలకు రైతు భరోసా ఇచ్చి మిగిలిన రెండెకరాలకు మినహాయించాలనే ప్రతిపాదన వచ్చింది.

**విధివిధానాల ఖరారు తర్వాతే బడ్జెట్ లెక్కలు**

కాగా, వ్యవసాయశాఖ అధికారులు స్లాబుల వారీగా రూపొందించిన నివేదికపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐదు, ఆరు, ఏడున్నర, పది ఎకరాల వారీగా కటాఫ్ నిర్ణయించి.. ఒక్కోదానికి ఎంత బడ్జెట్ అవుతుంది? అనే గణాంకాలు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చారు. ఇందులో 20 లక్షల మందిని తొలగిస్తే ఎలా ఉంటుంది? ఎంత బడ్జెట్ తగ్గుతుంది? అన్న వివరాలనూ వ్యవసాయశాఖ అధికారులు ఉపసంఘం ముందు తెలియజేశారు. దీనిపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనే చర్చించి, తుది నిర్ణయం తీసుకుందామని మంత్రివర్గ ఉపసంఘం భావించింది. విధివిధానాలు పూర్తిగా ఖరారైన తర్వాతే బడ్జెట్ లెక్కలు తేలనున్నాయి. కాగా మంత్రివర్గ ఉపసంఘం మరికొన్ని సార్లు సమావేశం కావాలని కూడా నిర్ణయించింది. రైతులకు సంబంధించిన అంశం కావటం, ప్రతిపక్షాలు అవకాశం దొరికితే విమర్శలు గుప్పించేందుకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని చర్చించినట్లు తెలిసింది. మరిన్ని భేటీలు నిర్వహించి సమగ్రంగా చర్చించిన తర్వాతే ప్రతిపాదనలు సిఫార్సు చేయాలని ఉపసంఘం సభ్యులు నిర్ణయించారు.

# ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ల బలవన్మరణం

## అప్పుల బాధతో ఒకరు, తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మరొకరు

## ఉమ్మడి మెదక్ జిల్లాలో కలకలం



సిద్ధిపేటకమాన్/ కొల్చారం (నర్సాపూర్): ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆదివారం ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. సిద్దిపేట పట్టణంలో అప్పుల బాధ భరించలేక ఒకరు, మెదక్ జిల్లా కొల్చారం మండలంలో తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మనస్తాపానికి గురై మరొకరు ఉరేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటకు చెందిన బండారి బాలకృష్ణ (34).. భార్య మానస, ఇద్దరు కుమారులతో కలసి సిద్దిపేట పట్టణం కాళ్లకుంట కాలనీలో నివాసం ఉంటున్నారు. బాలకృష్ణ రాజన్న సిరిసిల్ల జిల్లా 17వ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్ ఆర్మర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ సిద్దిపేట నుంచి విధులకు వెళ్లి వస్తుంటారు. కాగా, బాలకృష్ణ ఫోనిక్స్ అనే ఓ ప్రైవేటు కంపెనీలో ఫోన్ పే, గూగుల్ పే, నెఫ్ట్ ద్వారా పలు విడతలుగా సుమారు రూ. 25 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. ఈ క్రమంలో చాలా అప్పులు చేశారు. అయితే పెట్టుబడులపై ఆశించిన ఆదాయం రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని భార్యతో చెప్పి శనివారం రాత్రి ఎలుకల మందు కలిపిన టీని ఇద్దరు పిల్లలకు తాగించి, భార్యాభర్తలు కూడా తాగారు. ఆదివారం తెల్లవారుజామున మేలుకున్న బాలకృష్ణ లేచి చూడగా అందరూ స్పృహలోనే ఉన్నారు. ఇది గుర్తించి అతడు పక్క గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు బాలకృష్ణ భార్య మానస, ఇద్దరు కుమారులను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. మృతుడు రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ వాసుదేవరావు తెలిపారు.

**బ్లాక్ మెయిల్ చేస్తున్నారని..**

మరో ఘటనలో మెదక్ జిల్లా కొల్చారం పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కాటూరి సాయికుమార్ (55) బలవన్మరణానికి పాల్పడ్డారు. ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం.. హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్ భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలతో కలసి నర్సాపూర్‌లో ఉంటున్నారు. రోజూ అక్కడి నుంచే డ్యూటీకి వచ్చి వెళ్తుంటారు. శనివారం మధ్యాహ్నం కొల్చారం స్టేషన్‌కు డ్యూటీకి వచ్చారు. రాత్రి క్వార్టర్ రూమ్‌లో ఉన్నారు. ఆదివారం ఉదయం భార్య శైలజకు ఫోన్ చేసి, 'నేను చనిపోతున్నాను. నన్ను కొందరు బ్లాక్ మెయిల్ చేస్తున్నారు'అని చెప్పి స్టేషన్ ఆవరణలోని చెట్టుకు ఉరేసుకొన్నారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు

**తీవ్రంగా వేధించారు: మృతుడి భార్య శైలజ**

కొంతకాలంగా నర్సాపూర్‌లోని ఓ మహిళతో సాయికుమార్ తరచూ ఫోన్‌లో మాట్లాడేవారని ఆయన భార్య శైలజ తెలిపారు. ఇది తెలిసిన ఆ మహిళ భర్త.. వివాహేతర సంబంధం అంటగట్టడంతోపాటు కేసు పెడతానంటూ వేధించేవాడని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా అతడి అల్లుడితో కలసి చంపుతామంటూ తరచూ బెదిరించేవారని పేర్కొంది. తన భర్త మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు చేశారు.

# మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ

## 9.87% పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం

## పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట

## సొత్తును వెనక్కు తేవడంలో రాష్ట్రం టాప్

## ఫోన్ ట్యాప్ కేసులో ఇంటర్‌పోల్ సాయం

## 'సంధ్య థియేటర్'పై విచారణ సాగుతోంది

## వార్షిక నివేదిక విడుదలలో డీజీపీ జితేందర్

హైదరాబాద్, డిసెంబరు 29 : "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ. 142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ. 55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వారికి రూ. 180 కోట్ల మేర తిరిగి ఇప్పించాం. ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 25,184 ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది(17,571 ఫిర్యాదులు)తో పోలిస్తే.. సైబర్ నేరాల్లో 25.18% పెరుగుదల ఉంది. సైబర్ నేరాల్లో రికవరికీ సంబంధించి దేశంలోనే తెలంగాణ టాప్‌లో ఉంది" అని వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఏడాది నేరాల్లో 9.87% పెరుగుదల ఉందన్నారు. "గత ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 2,34,158గా ఉంది. వీటిల్లో 1,55,639 కేసులను నవంబరు నెలాఖరులోగా పరిష్కరించాం. ప్రాసిక్యూషన్, పోలీసు శాఖ కలిసి పనిచేయడం వల్ల చాలా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడం సాధ్యమైంది. వీటిల్లో మూడు మరణ శిక్షలు, 215 జీవిత ఖైదు శిక్షలున్నాయి. శిక్షలు పడ్డ వారిలో 35 మంది రౌడీషీటర్లున్నారు" అని వివరించారు.

**మహిళలపై నేరాలు**

మహిళలపై నేరాలు స్వల్పంగా పెరిగాయని డీజీపీ చెప్పారు. గత ఏడాది 19,013 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది వాటి సంఖ్య 19,922కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసుల్లో 18% మేర తగ్గుదల నమోదైందని వివరించారు. "రాష్ట్రంలో పనిచేస్తున్న 27 భరోసా కేంద్రాలు గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారం కేసుల్లో బాధితులకు అండగా ఉంటున్నాయి. ఈ ఏడాది షీటీమ్స్‌కు 10,862 ఫిర్యాదులు రాగా.. వాటిపై 830 కేసులు నమోదు చేశాం. మిగతా వాటిల్లో 3,329 పెటీ కేసులు. ఇతర కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాం. భరోసా కేంద్రాలకు 2,964 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 1,974 పోక్సో కేసులు కాగా.. 574 అత్యాచారాలు, 436 ఇతర వేధింపులకు సంబంధించిన కేసులున్నాయి" అని వెల్లడించారు. రేప్, పోక్సో కేసులకు సంబం?ధించి బాధితులకు ప్రభుత్వం రూ. 5.42కోట్ల మేర నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.

**రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని జితేందర్ తెలిపారు. "గత ఏడాది 23,491 రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. ఈ వాటి సంఖ్య 20,702కు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు కూడా 1.49% మేర తగ్గాయి. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,640మంది మరణించగా, ఈ ఏడాది 6,541మంది మరణాలు నమోదయ్యాయి. అత్యంత ఘోరమైన ప్రమాదాలు 2,336 నుంచి 1,018కి తగ్గాయి" అని వివరించారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి, తగు చర్యలు తీసుకోవడం ప్రమాదాల్లో తగ్గుదల సాధ్యమైందన్నారు. డీజీపీ వెల్లడించిన మరిన్ని ముఖ్యాంశాలు..

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటర్‌పోల్ సాయం తీసుకుంటున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. విదేశాల్లో తలదాచుకుంటున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్‌లను రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందని, కోర్టు పరిధిలోని అంశం కావడంతో దీనిపై మాట్లాడలేనని స్పష్టంచేశారు. బౌన్సర్లపై వచ్చిన ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని, తేడా వస్తే వదిలేది లేదన్నారు. మొట్ట మొదటి డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎసబీ), తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో(టీ-న్యాబ్)ను మరింత పటిష్ఠం చేస్తున్నాం. ప్రొవిజన్ మరియు లాజిస్టిక్ విభాగం ద్వారా పాత వాహనాలు, తుక్కు సామగ్రి అమ్మకం ద్వారా రూ. 9.49 కోట్లను ప్రభుత్వానికి డిపాజిట్ చేశామన్నారు. రాష్ట్రంలో 53,651 సీసీ కెమెరాలు పోలీసు ఠాణాల్లో ఉన్నాయని.. 11,64,645 సీసీ కెమెరాలు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. సగం ఠాణాల్లో సీసీ కెమెరాలు లేవని 'ఆంధ్రజ్యోతి' అడిగి ప్రశ్నకు బదులిస్తూ.. దశల వారీగా అన్ని పోలీసస్టేషన్లలో వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. పని ఒత్తిడి, వివిధ కారణాలతో పోలీసు సిబ్బంది ఆత్మహత్యలు నమోదయ్యాయని, వీటిని నివారించేందుకు ప్రతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ఎప్పటికప్పుడు పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్లు జరుపుతున్నామని.. ఈ ఏడాది 13 వేల మంది కొత్త కానిస్టేబుళ్లు నియమితులయ్యారని డీజీపీ వివరించారు. వీరిలో 30% మహిళలేనని తెలిపారు. డయల్ 100, 112 సమర్థంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో పోలీసులు సంఘటనాస్థలికి వెళ్తున్నారని వివరించారు.

**పిల్లల రక్షణకు హ్యాండ్ బుక్**

డిజిటల్ యుగంలో చిన్నారులు సైతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లను వాడుతున్నారు. ఇంటర్నెట్‌ను సర్ఫ్ చేయగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భద్రతకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎసబీ) రూపొందించిన హ్యాండ్ బుక్‌ను డీజీపీ విడుదల చేశారు. స్మార్ట్ ఫోన్లను పిల్లలు ఎంత సేపు వాడవచ్చు? ఏయే యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి? పేరంటల్ కంట్రోల్ ఎలా? తదితర అంశాలపై సైబర్ సెక్యూరిటీ నిపుణులు అందజేసిన సూచనలను హ్యాండ్ బుక్‌లో పొందుపరిచినట్లు డీజీపీ వివరించారు.

**చలానాలు మా లక్ష్యం కాదు**

ట్రాఫిక్ చలాన్ల ద్వారా రూ. 100 కోట్లు లేదా రూ.200 కోట్లను ప్రభుత్వానికి ఇవ్వడం తమ లక్ష్యం కాదని డీజీపీ స్పష్టం చేశారు. రహదారి భద్రత, ప్రయాణికుల ప్రాణాలను కాపాడడం తమ విధి అని వివరించారు. 2014కు ముందు 4% మంది వాహనదారులే హెల్మెట్ ధరించేవారని, ఇప్పుడు వారి శాతం 80కి పెరిగిందన్నారు. రోజూ 3,500 కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయని, వీటిల్లో ఒక్క హైదరాబాద్‌లోనే 2 వేలకు పైగా ఉంటాయన్నారు.



## పంతంగి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 29 : చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు సిపిఎం పార్టీ కార్యాలయం ఎదుట ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేక గ్రామాలు విలవిల బోతున్నాయని అని అన్నారు. దేశాన్ని పట్టుకొమ్మలు ఉన్న గ్రామాలు నేడు అంధ కారంగా మారాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేసి గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని అన్నారు. గ్రామంలో పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసీ రోడ్ లు ఎస్సీ కమ్యూనిటీ హాల్, కూరగాయల మార్కెట్ అసంపూర్తిగా నెలకొన్నమని అన్నారు. తక్షణమే పూర్తి చేయాలని దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలు ఉద్యోగా అవకాశాలు కల్పించాలని అన్నారు. దీక్షా శిబిరానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మద్దతు తెలియజేసి సంఘీభావం ప్రకటించారు. దీక్షా శిబిరం పాల్గొన్న వారిలోమండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సబ్ శాఖ1 కార్యదర్శి నేరేడు మహేష్ శాఖ2 కార్యదర్శి నందగిరి వెంకటేష్, మహిళా శాఖ కార్యదర్శి మహిళ సోనీ, సీనియర్ నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి, కడగంచి మల్లయ్య, కడగంచి రాములు, గుండె పురం మల్లయ్య,గ్రామ కమిటీ సభ్యులు చిరిక అలివేలు, బోయ బాల్ నరసింహ, మీసాల లింగయ్య, బోయ మధు, నక్క లింగస్వామి, రోడ్డ శివకుమార్, సిద్ధగోని శ్రీకాంత్, కడగంచి రాజేష్, సభ్యులు రోడ్డ భగత్ సింగ్, సుక్క శ్రీకాంత్, బర్రె రాజు పెరియర్, గుడ్డేటి సుజిత్, బోయ సాయి కిరణ్, చేకూరి రమేష్, సప్పిడి కౌసల్య, బర్రె శశిధర్, నక్క నాగరాజ్, బోయ పృథ్వీరాజ్, మరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### ::: మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 29 : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాలలు ఉమ్మడి జిల్లా నల్లగొండ లో ఎన్జీ కాలేజీ గ్రౌండ్ మైదానంలో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి కోరారు. చౌటుప్పల్ సిపిఐ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2024 డిసెంబర్ 26 నాటికి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నల్లగొండలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం. సుధాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని. సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, హాజరవుతున్నందున సిపిఐ 100 వసంతాల ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు పిల్లి శంకర్, టంగుటూరి రాములు, నీల బిక్షపతి, దాసరి అంజయ్య, దాసరి కృష్ణ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టాలీవుడ్‌పై 'అక్కినేని' చెరగని ముద్ర

అన్నారు. వచ్చే ఏడాది తొలిసారిగా వరల్డ్ ఆడియో, విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (డబ్ల్యూఏవీఈఎస)ను మన దేశంలో నిర్వహించనున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రపంచ కంటెంట్ సృష్టి కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దే దిశగా ఈ సదస్సు ఒక ముఖ్యమైన అడుగుగా మోదీ అభివర్ణించారు.

**ఐక్యతా సందేశం.. మహాకుంభ మేళా**

ఉత్తరప్రదేశ్‌లో జనవరి 13 నుంచి జరగనున్న మహాకుంభ మేళా ఐక్యతా సందేశాన్ని ఇస్తుందని మోదీ అన్నారు. విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరయ్యే ఈ కార్యక్రమం భిన్నత్వంలో ఏకత్వానికి చక్కటి నిదర్శనమన్నారు. ఈసారి డిజిటల్ మహా కుంభ్‌ను దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు వీక్షిస్తారని, కుంభమేళాలో తొలిసారి ఏఐ చాట్‌బాట్ సేవలు వినియోగించనున్నట్లు తెలిపారు. చాట్ బాట్‌లో కుంభ్‌కు సంబంధించి అన్ని రకాల సమాచారం 11 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆమోదించిన టూర్ ప్యాకేజీలు, వసతి, హోమ్‌స్టే గురించి భక్తులకు వారి మొబైల్ ఫోన్లకు సమాచారం అందించనున్నట్లు మోదీ వివరించారు. కాగా, 2015-23 మధ్య కాలంలో దేశంలో మలేరియా కేసులు, మరణాల సంఖ్య 80% తగ్గిందని డబ్ల్యూహెచ్‌వో నివేదిక పేర్కొందని, ప్రధాని అన్నారు. భారత్‌లో కేన్సర్ చికిత్సను సకాలంలో ప్రారంభించే అవకాశాలు పెరిగాయని లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో అధ్యయనం ప్రచురితమైందని గుర్తుచేస్తూ, ఇది దేశ ఆరోగ్య రంగంలో మరో ఘనతగా పేర్కొన్నారు. 90% మంది కేన్సర్ రోగులకు సకాలంలో చికిత్స అందించడంలో ఆయుష్మాన్ భారత్ పథకం కీలక పాత్ర పోషించిందని ప్రధాని తెలిపారు.

## జనవరిలోగా బీజేపీకి కొత్త అధ్యక్షుడు!

ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ నుంచి డి.పురందేశ్వరి సమావేశానికి హాజరయ్యారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతిని ఏడాది పొడవునా నిర్వహించడం, దేశంలోని వివిధ ప్రదేశాలలో అటల్‌జీ జీవితానికి సంబంధించిన సామాజిక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించడంపై నడ్డా దిశానిర్దేశం చేశారు. వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు, విజయాలు, ప్రధానంగా కార్గిల్ యుద్ధం, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, పోఖ్రాన్ అణు పరీక్ష, స్వర్ణ చతుర్భుజి జాతీయ రహదారి ప్రాజెక్ట్, కిసాన్ క్రెడిట్ కార్డ్ వంటి విజయాలను ప్రదర్శించనున్నారు. ఇలావుండగా వివాదాస్పద అంశాలపై ప్రకటనలు, వ్యాఖ్యలకు పార్టీ నేతలు దూరంగా ఉండాలని పార్టీ అధిష్టానం సూచించింది.

# ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ నియామకం

### నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్-ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్‌గౌడ్




హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ములుగు జిల్లా నుండి హైదరాబాద్ లో జరుగుతున్న గౌడ సంఘం రాష్ట్ర సమావేశానికి తరలివెళ్లిన గౌడ సంఘం నాయకులు. ఆదివారం రోజున హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లో గౌడ భవన్ లో నిర్వహించిన సమావేశంలో ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ చేతులమీదుగా శ్రీకాంత్ కు నియామక పత్రాన్ని అందజేశారు. నాపై ఎంతో నమ్మకంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు, ములుగు జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు శ్రీకాంత్ తెలిపారు. జిల్లాలోని గౌడ సంఘం జాతి కోసం, గౌడల అభివృద్ధి కోసం వారి సమస్యలపై నిరంతరం ఉద్యమిచ్చి పరిష్కరించే దిశగా పనిచేస్తానని అన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీల పునరుద్ధరణ కోసం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ లను ఎస్టీలుగా గుర్తించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టడుతున్న గౌడ జాతి అభివృద్ధికి తోడ్పడుతారని అన్నారు. త్వరలోనే ములుగు జిల్లా కేంద్రంలో మరియు మల్లంపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో ములుగు జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గోపి,గాలి వసంత కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ గడ్డమీది కళ్యాణ్ గౌడ్, ములుగు గౌడ సంఘం జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, తెలంగాణ గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు గడ్డమీది అనురాధ గౌడ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తెలంగాణ ఆదర్శ కిరణము ఎడిటర్ ఫౌండర్ తాటి సుదర్శన్ గౌడ్, రాష్ట్ర ఎంసీ నెంబర్ తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, హన్మకొండ జిల్లా జాయింట్ సెక్రెటరీ బత్తిని వెంకటేశం గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి: దదువై రాఘవేందర్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ డిసెంబర్ 29: మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నామని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు ఫౌండర్ ట్రస్టీ కుమారుడు దదువై రాఘవేందర్ రావు పేర్కొన్నారు. ఆదివారం లాలాపేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్ ను లాలాపేట్ నఫీజ్ గార్డెన్ హాల్లో కంటెస్టడ్ కార్పొరేటర్ ఆదం సంతోష్ కుమార్, జాతీయ మెజీషియన్ సామల వేణు, మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్, అధ్యక్షులు చిలుక శ్రీనివాస్ కులస్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దదువై రాఘవేందర్ రావు మాట్లాడుతూ కులస్తులు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే మున్నూరు కాపు విద్యార్థి వసతిగృహం ట్రస్ట్ బోర్డ్ చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి సంవత్సరం ప్రతిభ కల్గిన ఎంతో మంది పేద విద్యార్థుల చదువుకోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపులు సామాజిక సేవలో ముందుంటారన్నారు. కులస్థులు ఒకరికొకరు సహకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. యాదగిరి గుట్టలో మున్నూరు కాపు వసతి భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మరో రెండంతస్థుల అదనపు నిర్మాణాన్ని చేపట్టబోతున్నామన్నారు. కులస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం లాలాపేట్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిలుక శ్రీనివాసులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా లాలాపేట్ మున్నూరు కాపుల సంక్షేమం కోసం వివిద కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. లాలాపేట్లో మున్నూరు కాపు భవనాన్ని నిర్మించుకున్నామన్నారు. కులస్థులందరు ఐక్యంగా ఉండి, సభ్యత్వ నమోదు చేసుకుంటేనే అన్ని విధాలుగా సంఘం నుంచి సహాయ సహాకారాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో




లాలాపేట్ మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి మీసాల శ్రీనివాస్, కోషాధికారి కొండమడుగు నాగరాజు, ఉపాధ్యక్షులు చింతల కృష్ణస్వామి, చిలుకూరి వెంకటర్ రావు, సేవెళ్లి వెంకటయ్య, గర్షమోహన్, మాడ ప్రమోద్ కుమార్, సలహాదారులు గుండం పాండు రంగం, కార్యదర్శులు చెలిమెల రాజు, పాట్ల చెరువు ముత్యాలు, పార్వతి పరమేశ్, సప్పిడి వెంకటేష్, ఆకుల లక్ష్మినారాయణ, లీగల్ సలహాదారుడు వంగ వెంకట్ రాజు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ మీసాల ప్రకాష్ రావు, చిలుక సంతోష్ కుమార్, తోట కార్తిక్ చక్రవర్తి, మీసాల శ్రీనివాస్, గడ్డం చంద్రకుమార్, మంత, సంతోష్, వంగల సురేష్, మత్యాల రాజ్ కుమార్, పార్వతి రాము, లక్కాకుల రమేష్, కాశ సంతోష్ పాటు పలువురు సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దివంగత గిరిజన నేత రాగ్యా నాయక్ వర్ధంతి





మిర్యాలగూడ, డిసెంబర్ 29:- (వార్త మిర్రర్) దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత ధీరావత్ రాగ్యా నాయక్ 23 వ వర్ధంతి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో రాగ్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాలినడకన బస్టాండ్ ఎదురుగా ఉన్న రాగ్యానయక్ విగ్రహం వరకు వెళ్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గిరిజన నాయకులు దివంగత నేత స్వర్గీయ రాగ్యానాయక్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించి స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం ఎంతోమంది రాబోవు తరాలకు ఆదర్శమన్నారు. మహానేత ఆశీర్వాదాల తోనే ఎన్నికల సమయంలో ఆయన స్థూపం నుంచి ప్రారంభించిన సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ కార్యక్రమం విజయవంతమయ్యి విజయానికి ఒక మెట్టుగా మారిందన్నారు. ఆయన మన నుంచి భౌతికంగా దూరమై 23 సంవత్సరాలు పూర్తవుతున్నా ఆయన సిద్ధాంతాలు, ఆయన కీర్తి ఇంకా మనందరిలో సజీవంగానే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి మాజీ చీఫ్ విప్ డి.భారతి రాగ్యనాయక్, మాజీ ఎంపిపి డి.రవితేజ, సీనియర్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, సయ్యద్ మహబూబ్ అలీ, ఇనాయత్ అహ్మద్ ఖాన్, కె.ఓంప్రకాష్, డిసీసీ ప్రధాన కార్యదర్శలు సిహెచ్.బాలు, నాగుణాయక్, బ్లాక్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, కె.బసవయ్య గౌడ్, కాంథారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు డి.శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి.జాని, పొలగానీ వెంకటేష్ గౌడ్, సిద్దునాయక్, ఉబ్బపల్లి కాశయ్య, అమృతరెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాగ్యానాయక్ అభిమానులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# భారీ టిప్పర్ ఢీకొనడంతో కూలి రోడ్డుకు అడ్డంగా పడ్డ హోర్డింగ్

### తప్పిన పెను ప్రమాదం



మిర్యాలగూడ, డిసెంబర్ 29:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకి-నార్కట్ పల్లి రాష్ట్ర రహదారిపై హనుమాన్ పేట ఫ్లైఓవర్ సమీపంలో దూరాన్ని సూచించే హోర్డింగ్ ను శనివారం భారీ టిప్పర్ ఢీకొనడంతో రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. కూలినప్పుడు వాహనాలు, మనుషులు లేకపోవడంతో భారీ ప్రాణ, ఆస్తి నష్టం తప్పింది. రోడ్డుకు అడ్డంగా హోర్డింగ్ కూలడంతో హైదరాబాద్ వైపు నుంచి అద్దంకి వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు. హైవే సిబ్బంది భారీ క్రేన్ సహాయంతో బోర్డును పక్కకు తొలగించారు. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.





## మృతి చెందిన మైనార్టీ కుటుంబానికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

## పార్టీలకు, కులమతాలకు అతీతంగా స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు -రాపర్తి రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : నారాయణపురం గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు ఎస్.కె జానీ గారి భార్య నిన్న అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ వారికి తక్షణ సహాయం కింద 5000/వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు, పార్టీలకు, కులమతాలకు అతీతంగా స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు ఎప్పుడు కొనసాగుతాయని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో కంట మహేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం, చిలువేరు (లారీ) భిక్షం బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి గాలయ్య, జక్కిడి యాద్ రెడ్డి, ఉప్పల శీను, చిలివేరు వెంకులు, ఏర్పు అంజమ్మ, ఉష, ఎడ్ల సత్తయ్య, బొడ్డుపల్లి బిక్షం, ఉప్పల ఆంజనేయులు, సోయిన బోయిన చందు, పేర రమేష్, చిలువేరు శేఖర్ ,ఓరుగంటి లింగస్వామి మరియుస్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కీ,శే అంతటి ఇస్తారి, గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్ ) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కీ,శే అంతటి ఇస్తారి గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, కీర్తిశేషులు అంతటి ఇస్తారి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా అంతటి ఇస్తరిగౌడ్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో అంతటి జంగయ్య గౌడ్, రిపోర్టర్ గంగపురం సాయి గౌడ్, తెలంగాణ బిక్షం, ఉప్పల శీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## డ్రైవర్ కుటుంబానికి రూ.18వేల ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 29 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన జంగిలి సుదర్శన్(40) ప్రైవేట్ పాఠశాల వాహనం నడిపి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా ఈ నెల 3న మల్లాపూర్ మండలం రేగుంట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యులు పరీక్షలు నిర్వహించి తుంటి ఎముక వద్ద బాల్ దెబ్బతినడంతో శస్త్ర చికిత్స చేశారు. ఆరు నెలలు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. డ్రైవర్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలుసుకున్న పట్టణంలోని ప్రగతి హై స్కూల్ లో 2002-2003 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న మిత్రబృందం, ఐ కేర్ ఫౌండేషన్ (ఎన్జీవో) సభ్యులు ఆదివారం సుదర్శన్ కు రూ.18 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ...మానవ సేవే...మాధవ సేవ అని మనసున్న మారాజులు.. స్పందించే దాతలు నేరుగా డ్రైవర్ సుదర్శన్ 9573967770 ను సంప్రదించి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి డిసెంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామానికి చెందిన కడారి వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. మృతుని గురించి తెలుసుకుని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో కడారి వెంకటయ్య కుటుంబానికి రూ “3000 ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వట్టెపు బాలయ్య,మాజీ ఎంపీటీసీ కడల సంతోష మల్లేష్,మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు ,మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్, డొక్కా లింగం కంకల శ్రీశైలం, యువ నాయకులు తాండ్ర తిరుపతి, అంజి (సిద్దు టైలర్ ) సురేష్,రమేష్, గణేష్, అల్లుడు కృష్ణ ,గ్రామ పెద్దలు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శీలం నాగేశ్వరరావుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 29... ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ నుండి ఓయూ పరిశోధక విద్యార్థి శీలం.నాగేశ్వర రావు డాక్టరేట్ పట్టా సాధించారు. 'సోషల్ సెక్యూరిటీ ఫర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ – ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ డిస్టిక్స్ ఇన్ తెలంగాణ' అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్, ఆల్ ఇండియా కామర్స్ అసోసియేషన్ ఫార్మర్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ కె. వి. అచలపతి పర్యవేక్షణలో (మార్గదర్శనంలో) శీలం.నాగేశ్వర రావు తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, రామనర్సయ్య నగర్ గ్రామంలో శీలం వీరబ్రహ్మం – వెంకటమ్మ దంపతుల రెండవ కుమారుడుగా శీలం.నాగేశ్వర రావు జన్మించారు. బిడ్డల చదువుల కోసం తన తల్లి తండ్రులు ఖమ్మం నగరంలోని ధంసలాపురం న్యూ కాలనీలో నివాసం ఉంటున్నారు. చిన్న తనం నుండే తల్లి, తండ్రుల కష్టాలను దగ్గర నుండి చూసిన శీలం.నాగేశ్వర రావు ప్రాథమిక విద్య నుండే చదువులో ముందు ఉండేవాడు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వైరాలో చదువుతూ పదవ తరగతిలో టాప్ ర్యాంక్ సాధించారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నయబజార్ లో ఇంటర్ పూర్తి చేసి, కాలేజీ టాపర్ గా, సి.ఈ.సి గ్రూపు నుండి ప్రభుత్వ కాలేజీల విభాగంలో జిల్లా స్థాయిలో సెకండ్ ర్యాంక్ సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ విద్యార్థి అవార్డును, నగదు బహుమతి పొందారు. డిగ్రీ చదివే కాలంలో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి, జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్ సాధించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం స్టేట్ లెవల్ ఎంట్రెన్స్ రాసి, బెస్ట్ ర్యాంక్ పొంది, ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కాలేజీలో అడ్మిషన్ పొందారు. ఆ తరువాత ఓయూ కామర్స్ డిపార్ట్మెంట్ లో పరిశోధన విద్యార్థిగా అడ్మిషన్ సాధించారు. ఈ క్రమంలో అనేక జాతీయ, అంతర్జాతీయ సెమినార్ లకు హాజరయ్యారు. పరిశోధన పేపర్స్ రాసి ప్రజెంట్ చేశారు. ప్రఖ్యాత జర్నల్స్ లో రీసెర్చ్ పేపర్స్ పబ్లిష్ చేశారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ( ఐసిఎస్ఎస్ఆర్) నుండి జాతీయ స్థాయి ఫెలోషిప్ కూడా సాధించారు. అకడమిక్స్ లో నిత్యం ఆసక్తిగా ఉండేవారు. తాజాగా ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అకడమిక్ ప్రయాణంలో తల్లి తండ్రుల అసమాన త్యాగం, ప్రోత్సాహం గొప్పవని అన్నారు. మరియు రీసెర్చ్ సమయంలో అద్భుతమైన మెళుకువలు, సూచనలు, సలహాలు ఇస్తూ గైడ్ చేసిన రీసెర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్ కె.వి.అచలపతి సహకారం వెలకట్టలేనిది అని అన్నారు. ఈ జర్నీలో తన జీవిత సహచరి స్వాతి సహకారం, తోడ్పాటు మరువలేనిదని అన్నారు. వీరందరీ మరియు బాల్యం నుండి విద్యా బుద్దులు నేర్పిన గురువుల కృషి , కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రొఫెసర్ల ప్రోత్సాహం వలన డాక్టరేట్ సాధించానని ఆయన తెలిపారు.

అంతేగాకుండా శీలం.నాగేశ్వర రావు ఉస్మానియా యూనివర్సిటీ వేధికగా తెలంగాణ రాష్ట్ర సాధనఉద్యమంలో కీలకంగా ఉన్నారు. అనేక బహిరంగ సభలు, సమావేశాలు, చర్చలు, ప్రదర్శనలు, లాంటి ఎన్నో పోరాటాలను తెలంగాణ కోసం నిర్మించారు. యాక్టివ్ గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా తెలంగాణ, విద్యార్థి పోరాటాలు నిర్మించారు. పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడిగా ,ఆల్ ఇండియా కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులు, నిర్బంధాలు చవి చూశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా చదువు తో పాటు సామాజిక బాధ్యతతో విద్యార్థి ఉద్యమాలకు తగిన ప్రాధన్యత ఇస్తూ క్లిష్టమైన కామర్స్ సబ్జెక్టు లో పరిశోధన పూర్తి చేసి డాక్టర్.శీలం.నాగేశ్వర రావు గా ఎదిగారు. డాక్టర్ గా మారడం గౌరవంగా, ఆనందంగా ఉన్నదనీ ఆయన తెలిపారు. ఈ జర్నీలో సహకరించి, మద్దతుగా నిలిచిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గొప్ప గుర్తింపు ఇచ్చిన ఉస్మానియా యూనివర్సిటీకి జీవితకాలం రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

# గుడిపల్లి ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## గురువులను సత్కరించిన 2001-2002 పదవ తరగతి పూర్వవిద్యార్థులు



గుడిపల్లి డిసెంబర్ 29 వార్త మిర్రర్ : ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల ప్రాంగణంలో అడుగు పెడుదూనే వారి హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ అప్యాయంగా ఒకరు నొకరు హత్తుకుంటూ యోగ క్షేమాలు తెలుసుకుంటూ అత్యంత వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–02 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం అంగడిపేట ఎక్స్ రోడ్లో ఫంక్షణాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారికి విద్యాబుద్దులు నేర్చిన గురువులు రిటైర్డ్ హెచ్ఎం మాధవరెడ్డి, ఎంఈఓ లు అరుంధతి మాతృనాయక్ అధ్యాపక బృందం ఆధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన చారు కొందరు. ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మదరినీలుగా కొందరు, వివిధ స్థితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పూర్వ విద్యార్థులు ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా తా మన వెన్నంటే ఉంది నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో ఆలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో ఆడీ పాడారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గుడిపల్లి ఎంఈఓ శ్రీనివాసులు నల్లగొండ ఎంఈఓ అరుంధతి దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ రిటైర్డ్ హెడ్మాస్టర్ మాధవరెడ్డి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పడాల సైదులు ఎర్ర యాదగిరి సుర బోయిన శ్రీనివాసులు సతీష్ రాంబాబు దశరథం సత్యనారాయణ కొండల్ రంజిత కల్పన సునీత ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకూరి శ్రీకాంత్




దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఏబీవీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ను నిరుద్యోగ యువతను ఉద్ధరిస్తామని ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖను ఏమాత్రం పట్టించుకోవడం లేదని కనీసం విద్యాశాఖకు మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటు అని పేద విద్యార్థుల జీవితాలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యాశాఖను అలాగే కొనసాగించి విద్యా ర్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకూరి శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవు తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిలా మారాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఏబీవీపీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. సిద్దిపేట పట్టణంలో జరిగిన 43వ రాష్ట్ర మహాసభల్లో మూడు తీర్మానాలు. ఆమోదించామన్నారు. మహాసభల్లో ఆమోదించిన విద్యారంగ సమస్యల తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. విద్యార్థి, నిరుద్యోగులు కేసీఆర్ ప్ర భుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ని గద్దెనెక్కిస్తే కాంగ్రెస్ కూడా అదే బాటలో పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో విద్యకు 14శాతం నిధులు కేటాయిస్తే, తెలంగాణలో విద్యకు 6 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని మం డిపడ్డారు. ఏబీవీపీ నినాదం ఇస్తే ఆచరిస్తోందని, ఎక్కడ విద్యార్థులకు సమస్యలు తలెత్తినా అక్కడ ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వా న్ని గద్దెదించే వరకు అన్ని వర్గాల ప్రజలకు ఏబీవీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, కళాశాల అధ్యక్షులు సంజయ్ కృష్ణ, తులసిరం, నగర జాయింట్ సెక్రెటరీ యలమల హేమ సుందర్, సైదులు, శివ, రాజు, శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ప్రధానోపాధ్యాయునిపై అయ్యప్ప స్వాముల దాడి సరికాదు




చందంపేట డిసెంబర్ 29 వార్తా మిర్రర్ : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 23న మాదిగ జాతి బిడ్డ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై అయ్యప్ప స్వాముల దాడిని తీవ్రంగా ఖండించిన అందుగుల సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ టీఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద గుండాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మాదిగ ఉద్యోగులపై దాడులు చేస్తే రాష్ట్రమంతా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు ఏ దళిత ఉద్యోగుల మీద ఎక్కడ జరగకుండా దాడి చేసిన వారి పై చట్టాపరమైన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితురాలిని పరామర్శించిన మాజీ ఎంపీపీ

గత వారం రోజులక్రితం సంస్థాన్ నారాయణపూర్ లో కారు ప్రమాదం లో గాయపడిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిలుకూరి అంజయ్య గారి కుమార్తె కందగట్ల మల్లేశ్వరిని పరామర్శించిన నారాయణపూర్ మండల మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుకోనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి అంజయ్య, కాంగ్రెస్ నాయకులు సింగం కృష్ణ, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వంజరి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 29 ...తెలంగాణా వంజరి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరానికి సంబందించిన క్యాలెండర్ ను ఆదివారం తార్నాక లోని రాష్ట్ర వంజరి సంఘం భవనం లో ఆవిష్కరంచారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధానకార్యదర్శి కాందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, ట్రష్టు బోర్డు ఛైర్మెన్ సారంగు నర్సింగ్ రావు, ముఖ్యసలహాదారులు సాల్వేరు ముతయ్య, సలహాదారులు కాలేరు సురేందర్, బానుక ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆముద విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరిపే ప్రవీణ్ కుమార్, మాజీ అధ్యక్షులు కాలేరు విశ్వనాథం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## బంజారాల అభివృద్ధికి రాగ్యనాయక్ శేషంగా కృషి

మిర్యాలగూడ డిసెంబర్ 29:–(వాస్తమిర్రర్) : జన హృదయనేత, గిరిజన భాందవుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రాగ్యనాయక్ కు బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ బంజారాల అభివృద్ధికి రాగ్యనాయక్ విశేష కృషి చేశారనీ చెప్పారు. బంజారాల, ఉద్యోగుల, తండాల అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మక్లనాయక్, భీమ్లనాయక్, బాబుసింగ్, నానక్యనాయక్, లాలునాయక్, చందునాయక్, సేవ్య నాయక్, రవినాయక్, భాషా నాయక్, మోతీలాల్ పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 29 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో పద్మశాలి యువజన సంఘం నూతనంగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మోర గణేష్, ఉపాధ్యక్షులుగా నామని శేఖర్, కోశాధికారిగా నామని లక్ష్మీ నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా మోర శివకుమార్ ఎన్నికున్నారు. అనంతరం వీరిని శాలువాతో సన్మానించి పదవి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఎన్నికైన నూతన కార్యవర్గం ఆదివారం రోజున ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం పదవి విరమణ చేసిన సభ్యులు భోగ నరసయ్య, నామనీ సుమన్, మిట్టపల్లి రవీందర్, పొట్టవత్తిని నాగభూషణం, అనుమల్ల మల్లేశంల కు ఘనంగా సాలువ తో సన్మానం చేయడం జరిగింది. జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పద్మశాలి యువజన సంఘంను అభివృద్ధి పథంలో తీసుకువెళ్తామని, మా పైన నమ్మకం ఉంచి మమ్ములను ఎన్నుకొన్న కుల సోదరులకు ధన్యవాదములు తెలిపారు. అనంతరం కుల సోదరులు అందరు కలిసి సహాపంక్తి భోజనం చేయడం జరిగింది.




## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ అందజేత

మిర్యాలగూడ ,డిసెంబర్ 29:– (వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా కుట్టు మిషన్ శిక్షణ,క్లాత్ కటింగ్,కుట్టడం వంటి అన్ని రకాల కుట్టు మిషన్ శిక్షణ ను ఉచితంగా శిక్షణ పొందిన మహిళలకు శనివారం నేతాజీ కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ అహ్మద్ చావుష్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా తమ సొంత కాళ్ళ మీద తాము నిలబడటం కోసం మా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను ఇచ్చినట్లు వారు తెలిపారు. మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియాజ్, మహమూద్, మస్తాన్వలి ఉల్లా,సుంకు శ్రీనివాస్,బాసిద్,,గోరే,చౌదరి,కౌన్సిలర్ జానీ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో విశేష పూజలు



శంకర్పల్లి ,డిసెంబర్: 29 : (వార్త మిర్రర్) : శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి దేవస్థానంలో నేడు సోమవారం సోమావతి అమావాస్య సందర్భంగా విశేష పూజలు ఉంటాయని ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ తెలిపారు. ఈ సందర్భంగా సాయి శివ మాట్లాడుతూ ఆవు పాలతో శివుడికి చంద్రహోరలో పూజ చేసుకోవడం ద్వారా మనశ్శాంతి కలుగుతుందని, క్షీరన్నం, పెరుగన్నం నల్ల కుక్కకి పెట్టినచో శత్రుజయం కలుగుతుంది. ప్రదోషకాలంలో చండీ ప్రదక్షిణ విశేష ఫలితాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నే సుబ్రహ్మణ్యం మృతి తీరని లోటు

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 29:ప్రముఖ పారిశ్రామిక వేత్త,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు,జీనియ హాస్పటల్ ఛైర్మన్ కీర్తి శేషులు మన్నె సుబ్రమణ్యం మృతి టీడీపీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహ అన్నారు.ఆదివారం ఈసీఐఎల్ లోని లైన్స్ క్లబ్ హాలులో డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజి అధ్యక్షుడు నాగబైరవ సాంబశివరావు అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ యంఎల్ఏ,పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడిపి ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని,ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఎదిగిన మన్నే సుబ్రహ్మణ్యం అకాల మరణం కార్మిక లోకానికి తీరని బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు టీ జి కె మూర్తి,మాజీ కౌన్సిలర్ గడ్డమిది రాములు యాదవ్,మాజీ కౌన్సిలర్ ఎర్ర రమేష్ గౌడ్,ఉప్పల్ అడ హాక్ కమిటీ మెంబర్ కనక మేడల రాంబాబు,ఉప్పల్ ఆడ హాక్ కమిటి మెంబర్ నీరుకొండ సతీష్ బాబు,కంటెస్టడ్ కార్పరేటర్ దూడల నిర్మలా గౌడ్,బి సి సెల్ నాయకులు దూడల సాంబమూర్తి గౌడ్, శ్రీరాములు,వాసిరెడ్డి శివ ప్రసాద్,యన్ పి బోస్, వల్లభనేని వెంకట్రామ్,ఉప్పలపాటి రఘు,జంగారెడ్డి,ఉమా శంకర్ గౌడ్,కొండల రావు, పాపా రావు, పిళ్ళై,శివనంద్,సాయి నాగార్జున,ప్రసాద్,హేమంత్,రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావు,



కిషోర్, రమేష్,శంకర్,తరకేశ్వర్, సూర్ణం రాజేష్,నాగరాజు,సురేష్ గుప్తా,రామచందర్ గౌడ్, భిక్షపతి గౌడ్,తెలుగు దేశం పార్టీ సీనియర్ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.






# 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 29 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో సంఘ వ్యాపార లావదేవులు సంఘ వరి ధాన్యం కొనుగోలు వివరాలు సంఘ కార్యదర్శి చదివి వినిపించగా ఆమోదించారు. అనంతరం సంఘ గోదాముల పైన సంఘ నిధులచే రైతు సమావేశం మందిరం సంఘ ఆఫీస్ కార్యాలయం నిర్మించాలని కార్యవర్గ సమావేశాల సభ్యులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 137023 క్వింటాళ్ల ధాన్యం 1486 మంది రైతుల నుండి కొనుగోలు చేశామని తెలిపారు.డబ్బులు రైతుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. అనంతరం 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. సంఘ ఉపాధ్యక్షులు చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్లు గుండేబోయిన రూప మల్లయ్య దుర్క కృష్ణ, పబ్బతి వెంకటేశం దొడ్డి శ్రీశైలం,దొడీ బాలరాజు, బాతరాజు సాయిలు, దుబ్బాక శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ జెపి ఇన్ఫ్రా గ్రూప్ వెంచర్ గొప్పగా ప్రారంభం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 29 : చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామంలో సుమారు 222 ఎకరాల్లో చేసిన విజయ్ జెబి ఇన్ఫ్రా గ్రూప్ బ్రోచర్ ను మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ రెడ్డి, ఆదివారం విడుదల చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన సిహెచ్ విజయ రెడ్డి ఘనంగా వెంచర్ బ్రోచర్ లాంచ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ సంస్థ మధ్యతరగతి వారికి అందుబాటులోకి వచ్చే విధంగా ధరలు నిర్ణయించడం జరిగిందని దీనికి చాలా సంతోషంగా ఉందని అన్నారు.లగూన్ కాన్సెప్ట్ తో ఇక్కడ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, ఈ నిర్మాణం కేవలం ఫ్రాన్స్ లో మొదటగా చేశారని, మనదేశంలో బెంగళూరు తర్వాత హైదరాబాదులో లగున్ కాన్సెప్ట్ తో మా సంస్థ ద్వారా చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశరు.గెటెడ్ కమ్యూనిటీతో పాటు సోలార్ ఫెన్సింగ్ తో 100 కు 100 % రక్షణతో,వాల్ చుట్టూ ప్లాంటేషన్ మరియు 15 ఎకరాల్లో క్లబ్ ఏర్పాటు చేయడంతో పాటు మూడు ఎకరాల్లో స్కూల్ కి స్థలం కేటాయిస్తుండడం ఈ వెంచర్ ప్రత్యేకత అన్నారు.ఈ వెంచర్ కి ఎదురుగానే (ఎం ఎస్ ఎం ఈ) ఇండస్ట్రియల్ పార్క్ మరియు ఆందోల్ మైసమ్మ టెంపుల్,రామోజీ ఫిలిం సిటీ, త్రిపుల్ ఆర్ రింగ్ రోడ్డు అతి చెరువులో ఉంటుంది కావున ప్రతి ఒక్కరు వచ్చి ఇక్కడ ప్లాట్లు కొనుగోలు



చేయగలరని కోరుతున్నాము అన్నారు. మేనేజింగ్ పార్ట్నర్లు అశోక్ రెడ్డి , అంజిరామ్ ,తిరుపతి, దయాకర్ రెడ్డి బీరప్ప రాజేష్ రెడ్డి,సినీ నటులు జోగినాయుడు, వందలాది మంది కస్టమర్లు ,ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు,మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో అఖిల భారత యాదవ మహాసభ

## చందంపేట, నేరేడుగోమ్ము మండల అధ్యక్షులు నియామకం





దేవరకొండ డిసెంబర్ 29 వార్తా మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవుల కు అత్యధిక స్థానాలు కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్ అన్నారు. దేవరకొండ పట్టణంలో స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు అఖిలభారత యాదవ మహాసభ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రాల భారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు సామనబోయిన సుధాకర్ యాదవ్ తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర అధ్యక్షులు సంఘం రెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ రాష్ట్ర నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ సంఘం రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మీ కార్యక్రమాన్ని ఉద్దేశించి హాజరైన ముఖ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కుల గణన జరిగితే సమాజంలో అత్యధిక శాతం ఉన్నటువంటి యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో యాదవులు ఇంకా వెనుకబాటుతనానికి గురవుతున్నారని గ్రామస్థాయిలో యాదవ సోదరులకు కనీసం రాజకీయాల పట్ల అవగాహన లేకుండా పోయిందని వారన్నారు. రాబోవు ఎన్నికలలో యాదవ సోదరులు సంఘటితంగా ఉండే అవకాశం మరింత ఉందని వారన్నారు. యాదవ సోదరులు ఒకే తాటిపై ఒకే మాటపై ఉండే తరుణం ఆసన్నమైందని ఇది రాబోవు ఎన్నికలలో రాజకీయాలలో కొత్త రూపం దాల్చిన ఉందని వారన్నారు. అనంతరం చందంపేట నేరేడు గోమ్ము మండలాలకు నూతన అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులుగా చందంపేట మండలానికి శివ నారాయణ నేరేడు గోమ్ము మండలానికి గడ్డం వెంకటయ్య యాదవులను నియమిస్తూ నియామక పత్రాలను రాష్ట్ర నాయకులు అందజేశారు. అనంతరం వారి మండల కమిటీని అభినందిస్తూ వారికి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చందంపేట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య చింతపల్లి మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ యాదవ్ తిమ్మాపురం పీఏసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, ఏడుపుల గోవిందు యాదవ్, దేవరకొండ పట్టణం 20వ వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు మెరుగు పెద్దయ్య యాదవ్ గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీహెచ్ సేవలు, అభివృద్ధి పనులపై విశాఖ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద

విశాఖపట్నం వార్త మిర్రర్ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అం దించేందుకు కృషి చేస్తున్నామని విశాఖ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద అన్నారు. వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యతతో మెలిగేలా చూస్తున్నానన్నారు. ఆదివారం ఉదయం కేజీహెచ్ తన కార్యాలయంలో 2024 కు సంబంధించి కేజీహెచ్ సేవలు, అభి వృద్ధి పనుల పై మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా తరువాత కేజీహెచ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణా ళికను సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. కార్డియాలజీ, న్యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, పిడియాట్రిక్స్, క్యాన్సర్ చికిత్స కు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ సేవలు ఉచితంగా అందిం చబడుతున్నాయని పేర్కొన్నారు. సేవా లోపాలను సరిచేసే దిశగా చర్య లు చేపట్టామని, ఎవరైనా సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే 0891-2590102, 0891-2590100 నెంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ మేరకు రోగుల సహాయకులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.





## రాయికల్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 29 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని త్రికుటాలయం ఆవరణలో ఆదివారం సాయంత్రం చండీ పారివార్ ఆధ్వర్యంలో అయ్యప్ప సేవా సమితి సహకారంతో మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు .. ఉదయం స్వామివారి ఊరేగింపు, గణపతి హెూమం , అభిషేకం చేయగా రాత్రి మహా పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు.. అనంతరం భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ శర్మ, భరత్ శర్మ, స్కందత్, గుడికోట ఆలయ కమిటీ, చండి పరివార్ సభ్యులు అయ్యప్ప దీక్ష పరులు తదితరులున్నారు.



## అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలకు వామపక్షాల ఆధ్వర్యంలో నల్ల జెండాతో నిరసన

మిర్యాలగూడ , డిసెంబర్ 29:-( వార్త మిర్రర్ ) భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ను అవమానపరిచే విధంగా అమిత్ షా మాట్లాడారని ఆయనను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే అమిత్ షా అనేక పదవుల అనుభవిస్తున్నాడని ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. రాజ్యాంగాన్ని మార్చాలని ఉద్దేశంతోనే బిజెపి అనేక కుట్రలు చేస్తుందని తెలిపారు. దేశంలో రాజ్యాంగ మార్చేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని వాటిని తిప్పికొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లౌకిక తత్వం, సమానత్వం రాజ్యాంగంతోనే సాధ్యమవుతుందని చెప్పారు. అమిత్ షాను పదవి నుంచి తొలగించి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి లింగనాయక్, సిపిఎం నాయకులు పాపానాయక్ దయానంద్ ఖాజా మొహినోద్దిన్ శాంతి సుభాని విజయ్ చంద్రకళ పిచ్చయ్య హనుమంతు పాల్గొన్నారు



## ఐఎన్‌టియుసి మున్సిపల్ అధ్యక్షుడుగా ముత్యాల గణేష్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 29 : చౌటుప్పల్ ఐ ఎన్ టి యు సి మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడుగా ముత్యాల గణేష్ ను నియమించడం జరిగింది. అనంతరం ముత్యాల గణేష్ కు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ముత్యాల గణేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు జి సంజీవరెడ్డి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోయ రామచందర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు ఎస్ రాజయ్య, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు పెద్ద గోని రమేష్ గౌడ్, మండల నాయకులు చింతల సాయిలు,విరమల్ల సత్తయ్య, ఎస్కే జానీ బాబు, రావుల యేసు, ఎండి హరి, బడే సాబ్, చామట్ల శ్రీనివాస్, ఎండి చాంద్ పాషా, ఎస్కే హనీష్, దొనకొండ కృష్ణ, జనార్ధన్, సుక్క మని చరణ్, కంచర్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టిగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని ప్రముఖ సినీనటుడు, మిలీనియం స్టార్ కంచర్ల ఉపేంద్ర బాబు

విశాఖపట్నం వార్త మిర్రర్ సమిష్టిగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని ప్రముఖ సినీ నటుడు, మిలీనియం స్టార్ కంచర్ల ఉపేంద్ర బాబు అన్నారు. బాలభాను పురోహిత మరియు అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కంబాలకొండలో నిర్వహించిన వనమహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి అర్చకులు పురోహితులు ఏకతాటిపై పనిచేయాలని సూచించారు. వీరి సంక్షేమం కోసం ఉపకార స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ అందరినీ ఆశీర్వదించే అర్చకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహం ఉన్న యువతీ యువకుల కోసం తమ సంస్థ %బూాజ%ను సంప్రదించాలని కోరారు. అర్చక సంఘం అధ్యక్షులు జ్యోషుల కామేశ్వర శర్మ మాట్లాడుతూ తమ సంఘానికి స్థలం కేటాయించి భవన నిర్మాణానికి సాయం అందించాల్ని కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం యువ హీరోను అర్చక సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం వ్యవస్థాపకులు పంతుల వెంకటరమణ , మావుదూరు కిషోర్ కుమార్ శర్మ తో పాటు సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పన్న అలంకరణలు అపురూపం

**సింహాద్రినాదుడు అత్యంత మహిమాన్వితుడు**
**నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో**
**భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం వార్త మిర్రర్ : దేశంలోనే వరాహ,నారసింహ అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి ప్రత్యేకత అని అంతటి సింహాద్రి నాధుడు అత్యంత మహిమాన్వితులని మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో రూపొందించిన అప్పన్న అలంకరణలతో కూడిన 2025 నూతన క్యాలెండర్ ను ఆదివారం ఎంవీపీ కాలనీ లోని అయన నివాసం లో గంటా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎంతో మహిమ గల సింహాద్రి నాధుడును దర్శించుకోవడం ఎంతో శుభకరము అన్నారు. ఏటా నిర్వహించే పలు ఉత్సవాల్లో అప్పన్న స్వామికి చేసే అలంకరణలు ఎంతో అపురూపమన్నారు... ఆయా అలంకరణలతో ప్రత్యేకంగా క్యాలెండర్ రూపొందించి ముద్రించడం వాటిని భక్తులు కు అందించడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్ భక్తులకు కనువిందు చేస్తుందని, ప్రతీ ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుందని గంటా ఆకాంక్ష వ్యక్తము చేసారు.సింహాద్రి నాధుడు అలంకరణలతో రూపకల్పన చేసిన క్యాలెండర్ ను నిశితముగా పరిశీలించిన గంటా ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళా ఆసుపత్రి అధినేత,డాక్టర్ పివి రమణమూర్తి,పుష్కర గణేష్,డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కాపు సామాజిక వర్గం నాయకులు తోట దుర్గారావు. విశ్వ తదితరులంతా పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 29 : భవన నిర్మాణ కార్మిక సంఘం స్థాపించి 30 వసంతాలు పూర్తి చేసుకోని 31వ వసంతంలో అడుగు పెడుతున్న సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో వందలాది మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల పనిచేస్తూ మృతి చెందిన కార్మికులకు ఘనంగా నివాళులు అర్పించారు. వారి సేవలు స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుణగోని రాములు,ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల శివకుమార్, లక్కారం కమిటీ అధ్యక్షుడు నందగిరి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నందగిరి యాదయ్య, తంగడపల్లి కమిటీ అధ్యక్షుడు ఎన్నారం శ్రీనివాసు,ప్రధాన కార్యదర్శి జువ్వి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డిటెన్షన్ విధానాన్ని విరమించుకోవాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 29 : 5,8 తరగతులలో డిటెన్షన్ విధానాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వాళ్ళ డ్రాపౌట్స్ పెరుగుతుందని,పెదపిల్లలు ప్రభుత్వ పాఠశాలకు నష్టపోతారని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో ఎస్ఎఫ్ఐ చిన్న కొండూరు గ్రామ కార్యదర్శి చింతల మణికంఠ అధ్యక్షతన పిక్నిక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జండాను గ్రామ శాఖ అధ్యక్షులు చిమకన్ల కిషోర్ ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మహనీయులకు నివాళులర్పించి ,పిక్నిక్ ఉద్దేశించి వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 63 సంవత్సరాల తర్వాత 2009 విద్యాహక్కు చట్టాన్ని తెచ్చారని, ఎనిమిదో తరగతి వరకు ఫెయిల్ చేయరాదని నిబంధన సెక్షన్ 16లో ఉండి , డిటెన్షన్ కోసం విద్యాహక్కు చట్టాన్ని మార్చి, ప్రైవేటు కార్పోరేటర్లకు చదువును అమ్మివేసి పేదలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విద్యను అందకుండా దూరం చేయాలి, ఇప్పటికీ దేశంలో ఉన్నత చదువులు చదివేవారు 23% లో 11% ఎస్సీలు ఏడు శాతం ఎస్టీలు ఉన్నారు,దేశ అక్షరాస్యత 74 శాతం వుందని ఈ నిర్ణయం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతుందని, బాలికల విద్య మరింత దిగజారుతుందని, బాల్య వివాహాలు పెరుగుతాయని,5,8 తరగతుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యి,బాలకార్మికులు మారడం జరుగుతుందని, విద్య అనేది విద్యార్థి యొక్క సంపూర్ణ హక్కు అభివృద్ధి చేసేలా ఉండాలి తప్ప సంవత్సరం చివర్లో వచ్చే పరీక్షలు గ్రేడ్లు వల్ల విద్యార్థులు మానసికంగా కొలవడం సరైనది కాదు"అధ్యయనం , పోరాటం" నినాదాలతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం రాజీలేని పోరాటాలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిర్వహిస్తుంది.అందుకే జే ఎన్ యు నుండి హెచ్ సి యు వరకు స్టూడెంట్స్ ఎన్నికలలో విజయం సాధిస్తుందని అన్నారు,రాష్ట్ర విద్యారంగానికి తక్షణమే మంత్రిని నియమించాలి, రాష్ట్రంలో రోజు రోజుకు విద్యారంగం దివాళా తీస్తుంది పుడ్ ఫాయిజన్ ఘటనలు, గురుకులాల్లో అనేక సమస్యలు బయటకు వచ్చిన వాటిని ప్రభుత్వం పెడ చెవిన పెడుతుంది. పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల లేదు, కెజిబివి,సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు వారి డిమాండ్స్ తక్షణమే పరిష్కారం చేయాలి. సంక్షేమ వసతిగృహాల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బిచింతల శివ లావుడియా రాజు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు చింతల సుదర్శన్,మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ, ఐద్వా మండల కమిటీ సభ్యులు చెరుకు లక్ష్మమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు రాబోతు పద్మ, గ్రామ నాయకులు నందు మహేష్, జయంతు, నరసింహ, సిద్దు, అభినవ్, భాను, రాజు,అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థులకు శిక్షణ సర్టిఫికెట్‌లు

**శిక్షణ పొందిన విద్యార్థులకు**
**బ్లాక్ బెల్ట్‌లను సర్టిఫికెట్లను అందజేసిన సీఐ**



దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : విద్యార్థులకు చదువు ఒక్కటే సరిపోదని.. వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని దేవరకొండ సీఐ నరసింహులు తెలిపారు. దేవరకొండ పట్టణంలో ఆదివారం నాడు స్థానిక పీపీయర్ ఫంక్షన్ హాల్ లో ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ పట్టణ సీఐ నరసింహులు నేషనల్, రాష్ట్రస్థాయి కరాటే మాస్టర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా మాస్టర్ టి. చైతన్య ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన దాదాపు 50 మంది విద్యార్థిని విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా శిక్షణ తీసుకుంటూ వారికి అవసరమైన శిక్షణను అందిస్తూ వారిని కరాటే లో మంచి నైపుణ్యం కలిగిన విద్యార్థులు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా నుండి బ్లాక్ బెల్ట్ లో సుదీర్ఘంగా శిక్షణ పొందిన పదిమంది విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుమీదులుగా సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా కరాటే లో ఆయా విభాగాల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు కూడా సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ సీఐ నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ దేశంలోని ఏదో ఒక ప్రాంతం లో బాలికలు, ఆడ పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదువులకోసం బయటికి పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. బాలికలకు చదువు ఒక్కటే సరిపోదని.. వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని ఆయన అన్నారు. కొనసాగుతున్నది. ఈ శిక్షణతో తమ పిల్లలు ఎలాంటి ఘటనైనా ఎదుర్కొంటారనే నమ్మ కం తమలో కలిగిందని, సెల్ఫ్ డిఫెన్స్ కోసం విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక కరాటే శిక్షణ ఇప్పించాలని ఆయన కోరారు. కరాటే నేర్చుకున్న విద్యార్థులలో ఆత్మస్థైర్యం తో పాటు వారి మానసిక స్థితి కూడా మెరుగుపడుతుందని వారు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కరాటే జాతీయస్థాయి మాస్టర్లు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగే నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ పోటీలకు దేవరకొండ ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థులు కూడా పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను కరాటే మాస్టర్ టీ.చైతన్య వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు నేషనల్ కరాటే మాస్టర్లు మల్లికార్జున్ గౌడ్,కనక రాజు ,అమర్ సింగ్, సదాశివం,కేశవ్ గౌడ్, గణేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్,సాయి యాదవ్,విజయ్, ముసిని అంజిబాబు, పులి కంటి ధనంజయ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం**
**చేసుకున్న ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు**

దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో శనివారం నాడు దేవరకొండ పట్టణంలోని స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 375 మంది విద్యార్థులు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేయించుకోగా 45 మంది విద్యార్థులకు కళ్ళద్దాలు అవసరమని డాక్టర్ హరి నిర్ధారణ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని ఆమె తెలిపారు. విద్యార్థులు చదువుపై మరింత ఆసక్తిని కనబరచాలని వారి లక్ష్యాల దిశగా పనిచేయాలని ఆమె తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర విద్యార్థులకు ఎప్పటికప్పుడు వారికి అవసరమైన సామాజిక కార్యక్రమాలను నిర్వర్తిస్తుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ మాజీ ప్రెసిడెంట్ ఉషారాణి ఉచిత నేత్ర వైద్య శిబిరానికి సహకరించిన వారు సముద్రాల లక్ష్మి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్వేత ధ్యాన మందిర్ పుష్ప జ్యోతి కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో ప్రధానోపాధ్యాయుడి దాడిని ఖండించిన ముదిగొండ ఎల్లేష్



దేవరకొండ డిసెంబర్ 29 వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలో మాదిగ జాతీ బిడ్డ ప్రధానోపాధ్యాయులు కంబలపల్లి రాములు పై అయ్యప్ప స్వాముల దాడిని ఖండిస్తూన్నాం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా పనిచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మాదిగ ఉద్యోగులపై దాడులు కొనసాగిస్తే తెలంగాణ రాష్ట్రమంతా ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగబద్ధంగా సమానత్వం స్వేచ్ఛ ఉన్న లౌకిక భారత దేశంలో దళితులపై అంటరాని ముసుగులో ముప్పేటదాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన మండిపడ్డారు. త్వరలోనే మాదిగ సంఘాల ఆధ్వర్యంలో చలో తుక్కుగూడ కార్యక్రమానికి పిలుపునిస్తామని ఆయన తెలియజేశారు.



## ఈసీఐఎల్ -ఎన్ఎఫ్‌సి పరిసర రహదారులపై వాకర్స్ ను అనుమతించాలి

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 29:ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ ఎఫ్ సి, ఈసీఐఎల్ రహదారులలో ఉదయం వాకర్స్, రన్నర్స్ కు అనుమతి లభించేలా యాజమాన్యంతో మాట్లాడి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి తెలిపారు. ఆయన నివాసంలో ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్ సభ్యులు కలిసి ఇటీవల ఎన్ ఎఫ్ సి- ఈసీఐఎల్ సంస్థలు చేపట్టిన నియంత్రణ చర్యలపై విన్నవించుకున్నారు.క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తాము దశాబ్దాలుగా తమ ఆరోగ్య రక్షణకై సంస్థల సహకారంతో నడకదారిని ఉపయోగించుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు.ఇటీవల ఆ దారిలో వాకర్స్ ను భద్రతా కారణాలపై అనుమతించకపోవడంతో తమ ఆవేదనను వ్యక్తం చేశారు.చాలామందికి అనారోగ్య సమస్యలు ఉన్నాయని మానవీయ కోణంలో కనీసం తమకు ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య నడకదారిని ఉపయోగించుకునేందుకు అనుమతించేలా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే సానుకూలంగా స్పందించిన లక్ష్మారెడ్డి ఈసీఐఎల్ అధికారులతో,ప్రభుత్వ రంగ సంస్థలైన కార్మిక నాయకులతో మాట్లాడారు.ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ వాకర్స్ పట్ల సానుకూలంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పూర్తిస్థాయి నిషేధాజ్ఞలు కాకుండా ఉదయం ఆరు నుంచి తొమ్మిది గంటల వరకు వెసులుబాటు కల్పించేలా వారికి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.రెండు రోజుల్లోపు అధికారులు సానుకూలంగా స్పందించని పక్షంలో అవసరమైతే పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్ సభ్యులు రాజు గౌడ్,ఎంపల్లి క్రాంతి రణదేవ్, కె.రవీందర్,చంద్రమౌళి, సాగర్ రెడ్డి, నవీన్ గౌడ్, అంజి, రవీందర్,మనోజ్, గణేష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీమా సేవలు బాగోలేవా

**::: పోర్టబిలిటీతో మరో పాలసీ తీసుకోండిలా**

ఆరోగ్య బీమా పోర్టబిలిటీ.. పాలసీదారులకు తమ ప్రస్తుత హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని బీమా ప్రయోజనాలు ఏ రకంగా దెబ్బతినకుండా మరో కొత్త ఇన్సూరర్‌కు మార్చుకునేలా సహాయపడుతుంది. నో-క్లెయిం బోనస్, వెయిటింగ్ పీరియడ్ క్రెడిట్, ఇతర లాభాలను యథతథంగా ఉండేలా చేస్తుంది. ఉదాహరణకు మీకు ఓ రూ.10 లక్షల ఆరోగ్య బీమా ఉన్నది. ఎన్నో ఏండ్లుగా దీనికి ప్రీమియంలు చెల్లిస్తూనే ఉన్నారు. క్రమేణా ఆ ప్రీమియంలు పెరుగుతున్నా.. మీకు మీ బీమా సంస్థ క్లెయింలను సెటిల్మెంట్ చేస్తున్న తీరు మాత్రం నచ్చడం లేదు. ఈ సమయంలోనే రూ.15 లక్షల కవరేజీతో మరో బీమా సంస్థలో ఓ పాలసీ మీ దృష్టికొచ్చింది. పైగా దీనికి ఇప్పుడున్న ప్రీమియంల కంటే తక్కువే. దాంతో కొత్త పాలసీకి మారాలనుకున్నారు. అప్పుడు పోర్టబిలిటీ సదుపాయాన్ని ఎంచుకోవచ్చు. దీనివల్ల మీ బీమా కవరేజీ రూ.10 లక్షల నుంచి 15 లక్షలకు పెరుగుతుంది. పాత పాలసీలో ఏవైనా నో-క్లెయిం బోనస్‌లున్నా అవీ వర్తిస్తాయి. అలాగే ప్రీమియంలూ తగ్గుతాయి. నెట్‌వర్క్ హాస్పిటల్స్, మెటర్నిటీ లేదా తీవ్ర అనారోగ్య సమస్యల కవరేజీ కూడా బాగుంటుంది. ప్రస్తుత పాలసీ గడువు ముగియడానికి కనీసం 45 రోజుల ముందుగానే మీరు కోరుకున్న కొత్త సంస్థకు బీమా పోర్టబిలిటీ విజ్ఞప్తిని చేసుకోవడం మంచిది.